క్లుప్తంగా

వేధింపులకు గురైతే సమాచారం అందించాలి



అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

సుల్తానాబాద్‌రూరల్‌: మండలంలోని గర్రెపల్లిలో రామగుండం సీపీ ఆదేశాల మేరకు ఆదివారం షీటీం ఇన్‌చార్జి ఏఎస్సై మల్లన్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం సభ్యులు స్నేహలత మాట్లాడుతూ షీటీం సేవలు వినియోగించుకోవాలని సూచించారు. వేధింపులకు గురిచేస్తే భయపడకుండా 6303923700 లేక డయల్‌ 100కు ఫోన్‌ చేసి సమస్య తెలపాలని, సైబర్‌ క్రైం హెల్ప్‌లైన్‌ 1930 వినియోగించుకోవాలని సూచించారు.

తాగి వాహనం నడిపితే జైలుకు వెళ్లడం ఖాయం



డ్రంకెన్‌డ్రైవ్‌ నిర్వహిస్తున్న ఎస్సై శ్రావణ్‌కుమార్‌

సుల్తానాబాద్‌: తాగి వాహనం నడిపితే జైలుకు వెళ్లడం ఖాయమని సుల్తానాబాద్‌ ఎస్సై శ్రవణ్‌కుమార్‌ అన్నారు. మండల కేంద్రంలోని పూసాల రోడ్డులో ఆదివారం డ్రంకెన్‌ డ్రైవ్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగి వాహనం నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో డ్రంకెన్‌ డ్రైవ్‌ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ ధరించాలని సూచించారు. ఎస్సై 2 వేణుగోపాల్‌, హెడ్‌ కానిస్టేబుల్‌ తిరుపతిరావు, సిబ్బంది ఉన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు

సుల్తానాబాద్‌: మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ అన్నయ్యగౌడ్‌, కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు మాజీ సర్పంచ్‌ మినుపాల ప్రకాశ్‌రావును కాంగ్రెస్‌ పట్టణ నాయకులు సన్మానించారు. ఆదివారం ఆయన గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గరిగె శ్రీనివాస్‌, చిలుక సతీశ్‌, నోముల శ్రీనివాస్‌రెడ్డి, రాజేశం, చేపూరి రవీందర్‌గౌడ్‌, తాహేర్‌, దేవేందర్‌, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ రాజ్‌కుమార్‌ పటేల్‌ సన్మానించారు. డీసీఎంఎస్‌ జిల్లా మాజీ డైరెక్టర్‌ కల్లెపల్లి జానీ, మాజీ సర్పంచ్‌ సత్యనారాయణ పాల్గొన్నారు.

సామాజిక సేవకు డాక్టరేట్‌



డాక్టరేట్‌ అందుకుంటున్న తిరుమల్‌రావు

సుల్తానాబాద్‌రూరల్‌: మండలంలోని నర్సయ్యపల్లికి చెందిన సోషల్‌ జస్టిస్‌ ఫర్‌ వరల్డ్‌ హుమాన్‌ రైట్స్‌ కౌన్సిల్‌ సౌత్‌ ఇండియా వైస్‌ చైర్మన్‌ జూపల్లి తిరుమల్‌రావు చేసిన సామాజిక సేవకు డాక్టరేట్‌ అందుకున్నారు. తమిళనాడులోని హోసూర్‌లో ఆసియా ఇంటర్నేషనల్‌ కల్చర్‌ రీసెర్చ్‌ యూనివర్సిటీ అధ్వర్యంలో ఆదివారం డాక్టరేట్‌ ప్రదానం చేసి సన్మానించినట్లు ఆయన తెలిపారు.

సాంబయ్యపల్లి వాసికి డాక్టరేట్‌



డాక్టరేట్‌ అందుకుంటున్న లక్ష్మారెడ్డి

సుల్తానాబాద్‌: సుల్తానాబాద్‌ మండలం సాంబయ్యపల్లికి చెందిన కస్తూరి లక్ష్మారెడ్డికి ఆసియా ఇంటర్నేషనల్‌ కల్చర్‌ రీసెర్చ్‌ యూనివర్సిటీ డాక్టరేట్‌ ప్రదానం చేసింది. తమిళనాడులోని హోసూర్‌లో ఆదివారంనిర్వహించిన కార్యక్రమంలో సోషల్‌ జస్టిస్‌ ఫర్‌ వరల్డ్‌ హ్యూమన్‌ రైట్స్‌ జాతీయ చైర్మన్‌ డా. విజయ్‌కుమార్‌ డాక్టరేట్‌ అందజేశారు.

నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

రామగిరి: ఆర్జీ–3 ఏరియాలోని జీఎం కార్యాలయం ఎదుట రూ.3.50కోట్లతో ఏర్పాటు చేయనున్న ఎకో పార్క్‌ను సోమవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించనున్నట్లు ఆర్జీ–3 జీఎం ఎన్‌.సుధాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రమాదకరంగా రోడ్డు మలుపు

జూలపల్లి: మండల కేంద్రం నుంచి కొత్తూరు వెళ్లే దారిలో డి83 కెనాల్‌ వద్ద రోడ్డు మూల మలుపు ప్రమాదకరంగా ఉంది. హెచ్చరిక బోర్డులు లేక గతంలో డ్రిల్‌ వేసే ట్రాక్టర్‌ కెనాల్‌ పడిపోగా, డ్రైవర్‌ మృత్యువాత పడగా, మరో ఇద్దరు ద్విచక్రవాహనదారులు ఇందులో పడి గాయాలపాలయ్యారు. ఎస్సారెస్పీ అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని రెండు గ్రామాల ప్రజలతో పాటు వాహనదారులు కోరుతున్నారు.



మల్టీపర్పస్‌ విధానం రద్దుచేయాలి



మాట్లాడుతున్న నాయకులు

పెద్దపల్లిరూరల్‌: పంచాయతీల్లో మల్టీపర్పస్‌ వర్కర్స్‌ విధానం రద్దు చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీపెల్లి రవీందర్‌, ఖాజా డిమాండ్‌ చేశారు. పెద్దపల్లిలో ఆదివారం ముఖ్యనాయకుల సమవేశం నిర్వహించారు. మల్టీపర్పస్‌ వర్కర్‌ విధానాన్ని వ్యతిరేకిస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకోవడం లేదని వాపోయారు. పంచాయతీ సిబ్బందికి రెండో పీఆర్‌సీ వర్తింపజేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్‌ చేశారు. మల్టీపర్పస్‌ వర్కర్‌ విధానం రద్దుచేయాలని సోమవారం మండల పరిషత్‌ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుపేర్కొన్నారు. పాలకులు పట్టించుకోకపోతే నవంబర్‌ 4, 5వ తేదీల్లో దీక్షలకు దిగుతామని పేర్కొన్నారు. నాయకులు తిరుపతి, నరేశ్‌ ఉన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

జూలపల్లి: గ్రామ పంచాయతీ కార్మికులకు విధించిన మల్టీపర్పస్‌ పని విధానం రద్దు చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని జీపీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు సీపెల్లి రవీందర్‌ డిమాండ్‌ చేశారు. మండల కేంద్రంలో జీపీ కార్మికులతో సమావేశాన్ని మండల అధ్యక్షుడు సంపత్‌ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మికులు సమస్యల సాధనకు సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఎదుట ధర్నాతో పాటు వచ్చే నెల 5, 6 తేదీల్లో హైదరాబాద్‌ ఇందిరాపార్కు వద్ద నిర్వహించే 48గంటల దీక్షల్లో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కార్మికులు బాణయ్య, లచ్చయ్య, భాస్కర్‌, నాగేశ్వర్‌, స్వప్న, రాజయ్య, రేవెల్లి సంపత్‌, రాజేశం, స్వామి పాల్గొన్నారు.

మారుపేర్ల కార్మికుల సమస్యలు పరిష్కరించండి



జనక్‌ప్రసాద్‌తో మారుపేర్ల బాధితులు

గోదావరిఖని: గత కొన్నేళ్ల నుంచి సింగరేణివ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్‌ను కోరారు. ఆయనను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన జనక్‌ప్రసాద్‌ సంస్థ సీఅండ్‌ఎండీ, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

'విప్‌' అడ్లూరికి సన్మానం



సన్మానిస్తున్న అన్నయ్యగౌడ్‌

సుల్తానాబాద్‌: రాష్ట్ర శాసనసభ విప్‌ అడ్లూరి లక్ష్మణ్‌ కుమార్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ అంతటి అన్నయ్యగౌడ్‌ ఆదివారం కలిసి సన్మానించారు. కరీంనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా తన నియామకానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో కష్టపడ్డ నాయకులకు ఎప్పుడూ సముచితస్థానం ఉంటుందన్నారు. మాజీ సర్పంచ్‌ అంతటి పుష్పలత, కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఫీల్డ్‌ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఫీల్డ్‌ అసిస్టెంట్లు

రామగిరి: ఫీల్డ్‌ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మంథని బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌ను మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్‌ మండలాల ఫీల్డ్‌ అసిస్టెంట్లు కోరారు. ఆదివారం నాలుగు మండలాల ఫీల్డ్‌ అసిస్టెంట్లు ఆయనను కలిసి సమస్యలు విన్నవించారు. ఉద్యోగ భద్రత, పేస్కేల్‌ అమలుతో పాటు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాలుగు మండలాల ఫీల్డ్‌ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



మాట్లాడుతున్న నాయకులు

ముత్తారం: తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్‌, మహిళా మండల అధ్యక్షురాలు ఇందారపు లక్ష్మి, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి కోరారు. ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం వారు మాట్లాడుతూ కమిటీ పర్యవేక్షణలో ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు, తెలంగాణ ఉద్యమ సంక్షేమ బోర్డు ఏర్పాటుతో ఆదుకోవాలని కోరారు. ఉద్యమకారుల సంఘం మండల ఉపాధ్యక్షుడు బర్ల నరేశ్‌, కార్యదర్శి అల్లం తిరుపతి, తూటి లక్ష్మణ్‌, కలవేన బాలమల్లు, తోట సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ధర్మారం: కాంగ్రెస్‌ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు చింతల తిరుపతి డిమాండ్‌ చేశారు. ధర్మారం మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో తిరుపతి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో 10శాతం కేటాయించాలని డిమాండ్‌ చేశారు. మండలకేంద్రంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఉద్యమకారులు లక్ష్మీనర్సింహస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌ ఠాకూర్‌ హన్మాన్‌సింగ్‌, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు పాకాల రాజయ్య, మాజీ ఎంపీటీసీ మూల మల్లేశం, పాక వెంకటేశం, సొల్లు ఓదెలు, దేవి వీరేశం, పుట్ట శ్రీనివాస్‌, చొప్పదండి సతీశ్‌ పాల్గొన్నారు.

నడకతోనే ఆరోగ్యం



వాకర్స్‌ అసోసియేషన్‌ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

పెద్దపల్లిరూరల్‌: ప్రస్తుత సమాజంలో షుగర్‌, బీపీ లాంటి వ్యాధులు పెరుగుతున్నాయి, వాటి నియంత్రణకు నడక ఖర్చులేని ఔషధమని వాకర్స్‌ ఇంటర్నేషనల్‌ డిస్ట్రిక్ట్‌ 303 ఏరియా గవర్నర్‌ ఎల్లాగౌడ్‌, భారతి అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఐటీఐ ఆవరణలో ఆదివారం నూతనంగా ఎన్నికైన వాకర్స్‌ అసోసియేషన్‌ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. జిల్లా కోఆర్డినేటర్‌ వెంకటరెడ్డి, అధ్యక్షుడు కొట్టి లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, జాయింట్‌ సెక్రటరీ కృష్ణారెడ్డి, కోశాధికారి సతీశ్‌తో పాటు గోపు శ్రీనివాస్‌, రాజమౌళి, ఎలువాక రమేశ్‌, చంద్రారెడ్డి, శ్రీకాంత్‌, నరేందర్‌, రమణ, వెంకన్న, వెంకటేశం, అతీఫ్‌ను సత్కరించారు. నాయకులు సుధాకర్‌రావు, జగదీశ్వర్‌గౌడ్‌, రమణారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర కన్వీనర్‌గా చందాల శైలజ

గోదావరిఖనిటౌన్‌: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతాల్లో సీనియర్‌ మహిళా న్యాయవాది చందాల శైలజ మూడోసారి ఆల్‌ ఇండియా లాయర్స్‌ యూనియన్‌ (ఐలు) మహిళా కన్వీనర్‌గా ఎన్నికైంది. ఈనెల 26, 27వ తేదీల్లో ఖమ్మంలో నిర్వహించిన మూడో రాష్ట్రస్థాయి మహిళా సమావేశంలో ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. వీరి ఎంపికపై ఐలు జిల్లా అధ్యక్షుడు గోషిక ప్రకాశ్‌, ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌ ఉమర్‌, గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌, ఉపాధ్యక్షులు ప్రదీప్‌, సీనియర్‌, జూనియర్‌ న్యాయవాదులు అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన మీసేవ సంఘం

ఎలిగేడు: మండలంలోని శివపల్లిలో ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును, జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ అంతటి అన్నయ్యగౌడ్‌ను ఎమ్మెల్యే నివాసంలో మీసేవ సంఘం సభ్యులు ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా మీసేవ సమస్యలను వివరించడంతోపాటు నవంబర్‌ 4న హైదరాబాద్‌లోని ఆర్టీసీ భవన్‌లో జరిగే సమావేశానికి రావాలని ఆహ్వానించారు. మీసేవ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్‌ సెక్రటరీ నగునూరి శ్రీనివాస్‌, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బండారి రాజ్‌కుమార్‌, పెద్దపల్లి మండల అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్‌, నాగుల మల్లేశం, బంక భూమేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



ముత్తారం: ముత్తారం జెడ్పీ పాఠశాలలో గతంలో పనిచేసిన తాడూరి సంపత్‌ కుమార్‌ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్నారు. ఈ మేరకు ఆయనను ఆదివారం ముత్తారంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు సన్మానించారు. మాజీ సర్పంచ్‌ తాటిపాముల వకుళారాణి, ప్రధానోపాధ్యాయురాలు హైమావతి, టీచర్లు చేగొండ రాజ్‌కుమార్‌, లింగం శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● నేడు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సుల్తానాబాద్‌: పట్టణంలోని శాస్త్రినగర్‌లో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభిస్తారని సింగిల్‌విండో కార్యదర్శి సంతోష్‌ తెలిపారు. పలు ప్రాంతాల్లో ప్రారంభిస్తారని, కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

● నేడు రక్తదాన శిబిరం

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి పోలీస్‌స్టేషన్‌ ఆవరణలో సోమవారం ఉదయం 9గంటలకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఎస్సై లక్ష్మణ్‌రావు తెలిపారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

● రేపు పెద్దపల్లిలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

పెద్దపల్లిరూరల్‌: పట్టణంలోని అమర్‌చంద్‌ కల్యాణ మండపంలో ఈనెల 29న (మంగళవారం) ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్‌ అధ్యక్షుడు రమేశ్‌, కార్యదర్శి రాంకిషన్‌, కోశాధికారి సత్యనారాయణ తెలిపారు. కంటిచూపు లోపాలు ఉన్నవారు ఉచితంగా పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఆపరేషన్‌ అవసరమైన వారు తమ వెంట ఆధార్‌కార్డు, తెల్లరేషన్‌కార్డు, మొబైల్‌ఫోన్‌, బ్లాంకెట్‌ తెచ్చుకోవాలని సూచించారు.

● చికిత్స పొందుతూ యువకుడి మృతి

కమాన్‌పూర్‌: మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన రాసబత్తుల వెంకటేశ్‌(22) అనే యువకుడు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ట్రాక్టర్‌ డ్రైవర్‌గా పని చేసే వెంకటేశ్‌ కొద్ది రోజుల నుంచి కడుపునొప్పితో పాటు కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. ఆ బాధలను భరించలేక ఈ నెల 14న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి సెల్‌ఫోన్‌తో కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. కాగా కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యుల సూచనల మేరకు కరీంనగర్‌ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి బాగాలేదని అక్కడి నుంచి హైదరాబాద్‌ గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కమాన్‌పూర్‌ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

● పరామర్శ

ముత్తారం: ముత్తారంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్‌ఎస్‌ నాయకుడు చల్ల సమ్మయ్యపటేల్‌ను ఆదివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ పరామర్శించారు. మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య పటేల్‌, అత్తె చంద్రమౌళి, పప్పు స్వరూప పాల్గొన్నారు.

● ఓదెల మల్లన్న సన్నిధిలో పూజలు

ఓదెల: ఓదెల మల్లన్న దేవస్థానంలో ఆదివారం భక్తులు పూజలు చేశారు. ఉమ్మడి కరీంనగర్‌ జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు వచ్చారు.

● టీటీడీ సభ్యత్వ నమోదు ప్రారంభం

గోదావరిఖని: టీటీడీ సభ్యత్వ నమోదును ఆదివారం టీఎన్‌టీయూసీ యూనియన్‌ కార్యాలయంలో ప్రారంభించారు. ఏ పార్టీ ప్రవేశపెట్టని విధంగా రూ.వంద సభ్యత్వంతో రూ.5లక్షలు బీమా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర మాజీ కార్యదర్శి ఏడుకొండలు, నాయకులు మనీరాంసింగ్‌, దామోదర్‌రెడ్డి రవీందర్‌, స్వరాజ్యం, కళావతి పాల్గొన్నారు.



కమాన్‌పూర్‌: మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి కమాన్‌పూర్‌ ఎక్స్‌రోడ్డు వద్ద ప్రమాదకరంగా ఉన్న ఫ్లెక్సీని తొలగించారు. ప్రమాదకరంగా ఫ్లెక్సీ బోర్డు ఉందన్న విషయంపై సాక్షి దినపత్రికలో ఆదివారం కథనం ప్రచురితమైంది. దీంతో ఫర్నిచర్‌ షాపు నిర్వాహకులు తొలగించి తీసుకెళ్లారు. 'సాక్షి'లో కథనం ప్రచురించి సమస్యను పరిష్కరించినందుకు ఆర్టీసీ డ్రైవర్లు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వాట్సాప్‌ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్‌ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్‌ నంబర్లు: 97053 46608, 98499 71500

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కాల్వశ్రీరాంపూర్‌: 1985-86 బ్యాచ్‌ విద్యార్థులు



గోదావరిఖనిటౌన్‌: టీచర్లతో పూర్వ విద్యార్థులు

కాల్వశ్రీరాంపూర్‌: కూనారం జెడ్పీ హైస్కూల్‌లోని 1985–86 పదో తరగతి విద్యార్థులు ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. ఇందులో ఆర్డీవోలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, లాయర్లు, వ్యాపారవేత్తలు, వ్యవసాయదారులు.. తదితర రంగాల్లో స్థిరపడినవారు ఉన్నారు. వీరంతా పాఠశాలలో కలుసుకుని జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. తమకు విద్యా బోధన చేసిన గురువులు, అనాటి పెద్దలను పూలమాలు, శాలువాలతో సన్మానించారు. వివిధ కారణాలతో మృతి చెందిన గురువులు, మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించారు. అప్పటి ఉపాధ్యాయులు దండ నరసింహారెడ్డి, వెంకటయ్య, సత్యనారాయణ, ప్రకాశం, గోపాల్‌రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు డొంకెన మొగిలి, విజయ, కొల్లూరి రమాదేవి, రాయమల్లు, సాధనవేన రాజేశ్వరి, కొమురయ్య, సీనియర్‌ సిటిజన్‌ ఇమ్మడి రాజన్న, పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జనగామ పాఠశాలలో..

గోదావరిఖనిటౌన్‌: రామగుండం మండలం జనగామ జిల్లా ప్రజా పరిషత్‌ సెకండరీ పాఠశాలకు చెందిన 1995–96 బ్యాచ్‌ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. వారికి చదువు చెప్పిన గురువులను సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న స్నేహితులు

ఎలిగేడు: మండలంలోని ర్యాకల్‌దేవుపల్లికి చెందిన బుర్ర రమేశ్‌, అతని భార్య రమ అనారోగ్యంతో మృతి చెందారు. వారికి కూతుళ్లు హర్షిత, సుచిత ఉన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు 2003–04 ఎలిగేడు జెడ్పీహెచ్‌ఎస్‌ బ్యాచ్‌ స్నేహితులు అండగా నిలిచారు. వారి చదువులకు రూ.50వేల నగదు ఆదివారం అందజేశారు. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా అండగా ఉంటామని మృతుడి స్నేహితులు పిల్లలకు భరోసా ఇచ్చారు.

ఎన్‌సీసీ కేడెట్‌లకు అభినందన



అభినందిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌

గోదావరిఖనిటౌన్‌: గోదావరిఖని సెక్రెడ్‌ హార్ట్‌ స్కూల్‌ ఎన్‌సీసీ కేడెట్‌ విద్యార్థులను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్‌ రాజ్‌ఠాకూర్‌ ఆదివారం అభినందిచారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని 1400మీటర్ల మౌంట్‌ పటాల్సు 12గంటల వ్యవధిలో మిషన్‌ పటాస్‌ పూర్తి చేసి రికార్డు సొంతం చేసుకున్న ఎస్‌.అచ్యుత్‌ నందు, పి.కార్తీక్‌, కె.రాజ్‌కుమార్‌, సాయిచరణ్‌ను అభినందించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని అరకు ట్రెక్కింగ్‌ ఎక్స్‌పెడిషన్‌ పూర్తి చేసిన ఎస్‌.రిత్విక, సాద్వియాదవ్‌, శౌర్య, నర్తనతో పాటు వీరిని ప్రోత్సహించిన గైడ్‌ టీచర్‌ జ్యోత్స్నను ఎమ్మెల్యే అభినందించారు.

దావు రమేశ్‌కు జాతీయ కార్మికరత్న అవార్డు



కార్మికరత్న అవార్డు అందుకుంటున్న రమేశ్‌

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతానికి చెందిన సింగరేణి కార్మికుడు దావు రమేశ్‌ ఆదివారం హైదరాబాద్‌ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 7వ తెలంగాణ రాష్ట్ర (బీఎస్‌ఏ) కాన్ఫరెన్స్‌ కార్యక్రమంలో జాతీయ కార్మికరత్న అవార్డు అందుకున్నారు. దావు రమేశ్‌ హెచ్‌ఎంఎస్‌ సంఘంలో ఆర్జీ–2 వైస్‌ ప్రెసిడెంట్‌గా ఉంటూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి, సామాజిక సేవలు గుర్తించి నేషనల్‌ కార్మికరత్న అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్‌ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు అందజేశారు. దావు రమేశ్‌కు జాతీయ కార్మికరత్న అవార్డు రావడంపై తోటి కార్మికులు, సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

రామగిరి: జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్‌లో నవంబర్‌ మూడోతేదీన నిర్వహించనున్న మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర యువత అధ్యక్షుడు బండి సంజయ్‌ పిలుపునిచ్చారు. సెంటినరీకాలనీలో ఆదివారం మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం పోస్టర్‌ను సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఆత్మీయ సమ్మేళనానికి కేంద్ర మంత్రి బండి సంజయ్‌, నిజామాబాద్‌ ఎంపీ గడ్డం అరవింద్‌, కరీంనగర్‌ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌, ఎంఎల్‌సీ చింతపండు మహేందర్‌ హాజరుకానున్నారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలన్నారు. జిల్లా యువత అధ్యక్షుడు తొగరి సురేశ్‌, మండల యువత అధ్యక్షుడు చీటి సందీప్‌, నాయకులు ఆకుల నారాయణ, సైడ్ల సత్యనారాయణ, శివ పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లపై కేసు

మంథని: గోపాల్‌పూర్‌ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు అక్కడకు వెళ్లగా నలుగురు పారిపోగా ముగ్గురు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ఏడుగురిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి రూ.1800 నగదు, సెల్‌ఫోన్లు సీజ్‌ చేశారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెద్దపల్లి జిల్లా :
9951602934
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్‌ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పెద్దపల్లి : కె.తిరుపతి, ACO - 7997958206
పెద్దపల్లి : ఎం.మహేందర్‌, SR - 9573331940
మంథని : రాజేశ్‌ - 9676603963
రామగుండం : ప్రశాంత్‌ - 9652397696
టోల్‌ ఫ్రీ నెం. : 1800 425 9899